M. Reg. No. 3152 | ప్రతి 3 అణాలు | శుక్రవారము 22-9-50

# జమీన్ రైతు

ఈ వారంలో —
- ఆంధ్ర యూనివర్సిటీ సెనెట్ ఎన్నికలు....
- పాకిస్థాన్ జులుం....
- ఆహారమంత్రి పర్యటన
- మత ధర్మ సంస్థలు: రామస్వామి రెడ్డియార్ గారి అభిప్రాయం....

సంపుటి 22 | సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 38

# సిద్ధీపురంలో కూలీల దౌర్జన్యము

## కాలనీవారిపై దాడి : రాఘవయ్యగారిని చంపప్రయత్నించుట

సిద్ధీపురం కాలనీ వ్యవహారం విషమించి రాగానపడింది.

కాలనీవారులకు, వ్యవసాయ కూలీలకు వ్యక్తిచ్చిన విభేదాలు రైటింగులకు దారితీయినవి.

ల్యాండు కాలనైజేషన్ స్కీముక్రింద సిద్ధీపురంలో ఒక కాలనీ గత సంవత్సరం ఏర్పడింది. యానాది, ఎరుకల, ఆదిగాగల నిమ్నజాతులు 200 కుటుంబాలకు ఆ కాలనీలో ఆశ్రయమివ్వబడింది.

గత సంవత్సరం ఏర్పాటుప్రకారం కాలనీకి 300 ఎకరాలు చేదకూలీలకు 400 ఎకరాలు ప్రత్యేకించబడినవి.

కాలనీకి ప్రత్యేకించిన 300 ఎకరాలలో గత సంవత్సరం కాలువకు దక్షిణంగావున్న 200 ఎకరాలు సాగుచేయబడింది.

కూలీలకు యివ్వబడ్డ 400 ఎకరాలుగూడా, సహకారపద్ధతిని దున్నబడిందిగాని, సాగుకాలేదు. కూలీలకు దక్షిణప్రక్క ప్రత్యేకించబడిన 240 ఎకరాలలో లాట్సువేయగా 108 మంది దుర్భ్యర వ్యవసాయ కూలీలకు 108 ఎకరాలు వచ్చిందట.

ఈ సంవత్సరం సిద్ధీపురం, పడమటిపాలెం, ... గారెడ్డిపాళ్యం కూలీలు కాలనీ అచ్చట ఎత్తివేయాలని, అది తమకు యివ్వాలని పట్టుబట్టారు. కాలనీలోనివారు సాగుచేస్తే తాము సాగుచేయగలమని వారు చెప్పారట. కలెక్టరువచ్చి తాను దీనిని త్వరలో పరిష్కరిస్తానని, యిరువురూ సాగుచేయవద్దని సలహా చెప్పివచ్చాడట. కాలనీలో ఏలాటి కొర్రైవాళ్ళు సాగకుండా వుండుటకు చేయూతు చంద్రారెడ్డి, కొందరు కూలీలవద్ద ప్రూఫ్ కూడా తీసుకొన్నారట.

కాలనీవారు 400 రూపాయిలు ఖర్చుపెట్టి నారుపోసుకొనిగూడా కలెక్టరు వుత్తర్వుకొరకు ఎదురుచూచు వుండినారట.

రవిన్యూబోర్డుమెంబరు సత్యనారాయణ వచ్చాడు, కాలనీని సందర్శించాడు. కాలనీ ఎంతమాత్రం ఎత్తివేయుటకు వీలులేదని, అది యిప్పుడున్న చోటనే వుండాలనిచెప్పి, కాలనీవాళ్ళను సాగుచేసుకోమని చెప్పాడట. 200 ఎకరాలు కాలనీకి, 200 ఎకరాలు రాజకీయబాధితులకు, 240 ఎకరాలు వ్యవసాయ కూలీలకు యివ్వబడినట్లు ప్రకటించాడట.

సత్యనారాయణ చెప్పినప్రకారం కాలనీవాళ్లు నారుపోసుకోబోగా, కూలీలుగూడా ప్రవేశించి పోశారని, అప్పుడు ప్రభుత్వానికి రిపోర్టు చేయబడిందని తెలుస్తున్నది.

### వీటికంతా బెజవాడ పాపిరెడ్డి నాయకత్వమా?

మద్రాసులో జరిగిన మంత్రులు, బోర్డుమెంబర్ల సమావేశంలో సిద్ధీపురం కాలనీ అట్లానే వుంచవలసినట్లు ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

దానిననుసరించి కాలనీవారికి భూములు స్వాధీనపరచుటకు కావలి డిప్యూటీ కలెక్టరు ఆచార్యులు, స్పెషల్ డెవలప్‌మెంటు ఆఫీసరు, వెన్నెలకంటి రాఘవయ్య అందరూ 20 తేది సిద్ధీపురం పోయ్యారు.

రాజకీయ బాధితులకు యివ్వ నిర్ణయించిన భూమిని స్వాధీనపెట్టుకొనుటకు మన్నేపల్లి నాను మంతిరావు, బొమ్మా శేషు రెడ్డి ఆదిగాగల కాంగ్రెసువాదులుగూడా పోయివుండిరి.

మెండట్లో కాలనీభూములు, వాటి పొద్దులు చూచి ఆర్. డి. ఓ. మధ్యాహ్నం సిద్ధీపురంలో భోజనంచేసి, సాయంకాలం కాలువకు ఉత్తరపువైపున రాజకీయ బాధితులకు కేటాయించబడిన భూములను చూచి కాలనీ చేరారట.

డిప్టీ కలెక్టరు కాలనీలోవుండగా బెజవాడ రామచంద్రారెడ్డిగారి కుమారుడు, సోమశిల్లా అనబడే పాపిరెడ్డి కారులోవచ్చి, భూములు పంచడానికి ప్రభుత్వ వుత్తర్వేదైనా వున్నదా అని కొంటెగా ప్రశ్నించాడని, వుత్తర్వులేకుండా ఏపని చెయ్యమని ఆర్. డి. ఓ. చెప్పగా, అది రహస్యమైందా, బహిరంగమైనదా అని తిరుగా ప్రశ్నించాడని. దానికి ఆయన అది రహస్యమైన దేనని చెప్పాడని తెలుస్తున్నది.

సాయంత్రమయిన తర్వాత రాఘవయ్య నెల్లూరుకు వచ్చుటకు కాలనీనుండి రోడ్డుదగ్గరకు బేరి పాపిరెడ్డిగారితో మాట్లాడుచుండివాడని, యింతలో ఎవరోవచ్చి నారుపేరుకుంటుండిన కాలనీవారిపై కర్రలు, కత్తులతో దండెత్తివస్తున్నారని చెప్పారని, రాఘవయ్యగారు వెంటనే ఏదైనా ప్రమాదం సంభవించవచ్చునన్న భయంతో రా. ... నారాయణరావుగారి కారులో ఎక్కి బయలుదేరగా, వెనుకనుండి ఈలలు వినబడ్డవని, ఒక ఫర్లాంగుదూరం పోకముందే రెండు వైపుల దండలనుండి కర్రలతో రోడ్డుప్రక్కన నిలబడి వుండినారని, అడ్డగించమని, చంపమని కేకలు వినబడ్డాయని అనేకులంగాపోతున్న కారుపై ముందు రాళ్లవర్షం కురిసిందని, రాఘవయ్యగారు ముందు సీట్లోవుండి, క్రిందకువాలిపోయివున్నాడని, డ్రైవరు కూడా కలవంచి నడిపాడని, అప్పటికి వెర్ర కర్రలతో కారుకుకొట్టారని తెలుస్తున్నది. రాఘవయ్యకుగాని మరెవ్వరికిగాని దెబ్బలు తగులలేదుగాని, రాజకీయబాధితుల భూమికొరకు మద్రాసునుండి సిద్ధపురం వచ్చివుండి, ఆ కారులోనే వస్తుండిన దుర్గా రమణమ్మగారి వుడికన్నుకు మాత్రం బలమైన గాయంతగిలింది.

రాఘవయ్యగారి కారుపై దౌర్జన్యం జరిగిన విషయం కాలనీలో వుండిన ఆర్. డి. ఓ. కు తెలిసి, ఆయన వెంటనే జీపులో ఆ ప్రదేశానికి వచ్చి, ఆయనక్కడ దిగి, జీపును పోలీస్ కొరకు బుచ్చికి పంపాడని, బుచ్చిలో పోలీస్ లేక, కలిగిరి చెరువునుండి నెల్లూరుకు ఫోన్ చేశారని తెలుస్తున్నది.

రాఘవయ్య నెల్లూరుకు వచ్చి, పోలీస్ స్టేషనుకుపోయి రిజర్వు దళాన్ని పంపమనగా, వారిదగ్గర కానిస్టేబుల్సు లేరు అన్నారని, కాని రాత్రిగ రాఘవయ్యగారు యిస్తామన్నా ప్రూనములేదని; కలెక్టరు, ఆర్. డి. ఓ. లు ... లేకుండబట్టి, నూజీవులో వున్న కలెక్టరుకు, కావలి ఆర్. డి. ఓ. తాసిల్దారు, డెవలప్‌మెంటు ఆఫీసరు 400 మంది కూలీల మధ్య వుండి ప్రమాద స్థితిలో చిక్కుకొని వున్నారని, పోలీస్ రక్షణ అవసరమని టెలిగ్రాం యివ్వగా అదిచేరి కలెక్టరు ఆయనగా డి. యస్. పి. కి టెలిగ్రాం యిచ్చేవరకు పోలీస్ దళంపోలేదని, కావలి ఆర్. డి. ఓ. అచ్చటికి వచ్చిపోయిన కూలీలను సర్దుబాటుచేసి, ... నుకు వచ్చి రాత్రి ఏమి ప్రమాదం జరుగకుండా చూచుటకు రిజర్వు పార్టీని తీసుకొనిపోయి అచ్చట కాపలా వుంచాడని, యిప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని తెలుస్తున్నది.

*** *** ***

—రొరవ 1-వ పేజిలో.

### నేరేడుపల్లె దాడిలో పాల్గొన్న ప్రముఖ కమ్యూనిస్టు వెంకటేశ్వర్లు కాల్చబడుట

ఆగస్టు 9 తేది నెల్లూరుజిల్లా కనిగిరి తాలూకా నేరేడుపల్లెపై జరిగిన కమ్యూనిస్టు దాడికి నాయకత్వం వహించిన ముగ్గురిలో ఒకడైన కాకుమాని వెంకటేశ్వర్లు ఉదయగిరి తాలూకా జంగాల పల్లెలో వున్నాడని తెలిసి, పామూరు సబ్ యిన్స్పెక్టరు, కొందరు కానిస్టేబుల్సుతోపోయి 18 తేది అతన్ని పట్టుకొన్నారు. క్రొత్తగా మీసాలు పెంచుకొని, గిరజాపెట్టుకొని వేషం మారిపోయివున్నాడట.

నేరేడుపల్లెపై జరిగినదానికి ముందు సన్నబడ్డవ్యూహము, ఎవరెవరు సహాయం చేసింది, ఏవిధంగా మున్సిఫ్‌ను చంపింది, వాళ్ల రహస్యస్థావరాలు అన్నీ చెప్పాడటగాని, ముల్లమంద రెడ్డి, నారసింహారెడ్డి జాడమాత్రం చెప్పలేదట.

19 తేది నేరేడుపల్లెలో చంపబడ్డ మున్సిఫ్ యింటి పోలీస్ ఆఫీసర్లకు ఏవిధంగా మున్సిఫ్‌ను చంపింది చూపుతూ, పామూరు సబ్ ఇన్స్పెక్టరుచేతవున్న రివాల్వర్‌ను లాగుకొని, కనిగిరి సర్కిల్‌ను కాల్చబోయాడని యింతలో కనిగిరి సబ్ యిన్స్పెక్టరు వెంకటేశ్వర్లను నాలుగు సార్లు కాల్చాడని, రెండు పైపొట్టలో, ఒకటి క్రిందపొట్టలో, మరొకటి కుడితొడకు తగిలాయని, హాస్పిటల్‌కు తీసుకపోతుండగా దారిలో మరణించాడని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

క్రొత్త డి. యస్. పి. వెంకటరంగం నాయుడుగారు, కందుకూరు ఆర్. డి. ఓ. అచ్చటకుపోయి విచారించివచ్చారని తెలుస్తున్నది.

పూర్తివివరాలు యింకా అందవలసివుంది.

# మత, ధర్మసంస్థల భూములను ప్రభుత్వం స్వాధీన పెట్టుకోరాదు

## కుమరప్ప కమిటీ సభ్యుడు శ్రీ రామస్వామి రెడ్డియార్ ప్రత్యేకాభిప్రాయం

కాంగ్రెసు వ్యవసాయ సంస్కరణల సంఘమువారి నివేదికనుండి గత నాలుగువారాలుగా వివిధ వ్యవసాయ విధానాలనుగూర్చి వివరంగా చర్చించబడింది.

మత సంస్థలు—ఇతర ధర్మసంస్థల విషయంలో ఆ నివేదికలోని సూత్రాలను విచక్షణతో పాటించడం అవసరమని తెలుపుతూ మాజీ మద్రాసుముఖ్యమంత్రి శ్రీ ఓమందూరు రామస్వామి రెడ్డియార్ గారు ప్రత్యేకంగా పొందుపరచిన సూచన ఇప్పుడు ప్రకటించబడుతున్నది.



సమాజానికి ఎక్కువ ఉపయోగకరమైన పనులను నిర్వహిస్తున్న అనేక మత, ధర్మ, విద్యా సంబంధమైన సంస్థలు దేశమంతటా విస్తరించి ఉన్నాయి. ఉదాహరణకు, దక్షిణ ఇండియాలో చిన్నవి పెద్దవి కలిసి మొత్తం, సుమారు 27,000 హిందూ దేవాలయాలు కలవు. ఇవి కేవలం మత సంబంధమైన పూజామందిరాలు మాత్రమే కాదు. సమాజమంతటికీ సాంస్కృతిక, విద్యావిషయక, సాంఘిక అవసరాలను తీర్చుటకుకూడా ఉపయోగపడినవి. వేద పాఠశాలలను, పాఠశాలలు కొన్ని సందర్భాలలో విశ్వవిద్యాలయాలనుకూడా నడిపి ప్రజల విద్యాసంస్కృతుల అభివృద్ధికి అధికంగా తోడ్పడ్డాయి.

పేదలకు ఉచిత వైద్య సహాయాన్ని కలిగించటానికి ఆసుపత్రులు, ఔషధశాలలు ఏర్పర్చబడినవి. ఈ సంస్థలకు సంబంధించిన అనేక అనాథ శరణాలయాలుకూడా కలవు. దేవాలయాలు మన లలిత కళలను - శిల్పము, చిత్రలేఖనములవంటి వాటిని నిలబెట్టడానికి తోడ్పడ్డాయి. ఏటేటా, ఉత్సవాలు జరపడంద్వారా స్థానిక పరిశ్రమల అభివృద్ధికి అవకాశం కలిగించాయి. శ్రద్ధగా పరిశీలిస్తే, సమాజమంతటియొక్క కార్యక్రమాని దేవాలయాలు కేంద్రాలై వుండినవని తెలుసుకోవచ్చు.

దేవాలయాలతో పాటు, మఠములని పిలువబడు మత సంబంధమైన, ధర్మ సంస్థలు అనేకంవున్నవి. హిందూ మతముయొక్క వివిధ తత్వాలను ప్రచారం చేయడమే ఈ మఠాల ప్రధాన ఆశయం. అంతేగాక, విద్యా సంస్కృతుల అభివృద్ధికికూడా ఈ మఠాలు ఎక్కువగా తోడ్పడినవి.

పూర్వం, రాజులు, ఇతరవ్యక్తులు ఇట్టి ధర్మ సంస్థలు సమాజానికి చేస్తున్న సేవను దృష్టిలో వుంచుకొని, విశాలమైన సాగుభూమిని దానమిచ్చి ట్రస్టులు ఏర్పాటుచేశారు. మహమ్మదీయ రాజులు కూడా హిందూ దేవాలయాలకు, మఠాలకు పెద్ద పెద్ద భూములను దానమివ్వటం గమనార్హమైన విషయం. ఈ సంస్థలు ముఖ్యంగా తమ ఆధీనంలో వున్న భూమినుండి వచ్చేఆదాయంమీదనే ఆధారపడి ఉన్నాయి.

అదేవిధంగా, ప్రజాసేవకై నియోగింపబడిన క్రైస్తవ సంస్థలు, క్రైస్తవ చర్చీలు, మిషనరీ సంస్థలు చాలావున్నవి. వాటి మత సంబంధమైన పని పాటులను అటుంచితే, విద్యారంగంలో అవి మార్గదర్శకమైన కృషి చేస్తున్నాయి. అనేక కాలేజీలు ఈ క్రైస్తవ సంస్థలచేత సమర్థతతో నడుపబడుతున్నాయి. పేదలకు ఉచితంగా వైద్య సహాయము చేయడంలోకూడా వీరికి ప్రత్యేకత కలదు. అనేక శరణాలయాలు వీరి రక్షణలోవున్నవి. ఈ సంస్థలకుకూడా భూములు ఉన్నాయి. వాటిమీద వచ్చే రాబడితోనే నిర్వహణాదులు జరుగుతున్నాయి.

మహమ్మదీయ మత సంబంధమైన సంస్థలకు

—కొరవ 11 వ పేజీలో

## గ్రూపురాజకీయాలు ఒక్క కాంగ్రెస్‌తోనేగాదు ఆంధ్రయూనివర్సిటీ ఎన్నికలలోగూడా!

ఒక వైపు రాష్ట్రంలో కాంగ్రెసు ఎన్నికలగూర్చి ఎంతో గలభా జరుగుతుంటే మనకు ఎవరికి తెలియకుండానే మన ప్రమేయమేమీ లేకుండానే యింకో ఎన్నికలు జరిగిపోయాయి. అవి ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్ ఎన్నికలు. పట్టభద్రుల స్థానాలు 15 కు మించపోయిస్తే విశ్వవిద్యాలయం ఎన్నికలతో ఎవరికీ సంబంధమే వుండదు. నిజానికి ఈ 15 స్థానాలకుమాత్రం రిజిష్టరయిన పట్టభద్రులకు ఓటుకే. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో యీవిధంగా ఓటర్లయిన పట్టభద్రులు సుమారు 4,500 పైన వుంటారు. ఈ సంవత్సరం పట్టభద్రుల స్థానాలు 15-కి 29గురు పోటీచేశారు. ఎన్నికలు జరిగాయి; ఫలితాలు ప్రకటించారు.

అయితే యింత నిశ్శబ్దంగా జరిగిన ఎన్నికల్లోకూడ తెరమరుగు విషయాలు లేకపోలేదు. ఈ 29గురు అభ్యర్థుల లోను ఒక అభ్యర్థి తనకుకలిగిన అనుభవాలను "జమీన్ రైతు" విలేకరితో మాట్లాడుతూ బయటపెట్టారు;

ఆంధ్రుల నైతిక జీవితం ఎంత పతనమై వుందో తెలియచేయడానికి వాటిని

—కొరవ 11వ పేజీలో




## నెల్లూరుజిల్లాలో ఆహారశాఖామంత్రి పర్యటన

16 వ తేదీ ఉదయం 11-45 గంటలకు ఆహార మంత్రి శ్రీ కోచీ విక్టోరియాగారి అధ్యక్షతన కలెక్టరాఫీసులో ఆహారపరిస్థితినిగూర్చి చర్చించే నిమిత్తం సభజరిగినది.

జిల్లాకలెక్టరు శ్రీ జోగప్పగారు జిల్లాలోని ఆహారపరిస్థితిని సమీక్షచేస్తూ అన్ని జిల్లాలకంటె నెల్లూరులో ప్రొక్యూర్‌మెంటు అత్యధికంగా జరిగినట్లు తెలిపిరి. ప్రొక్యూరుమెంటు చేయబడిన మొత్తం ధాన్యం- వడ్లు 80 వేల టన్నులు, మెట్టధాన్యాలు 8 వేలటన్నులు; అందులోగను 60 వేల టన్నుల ధాన్యం, 4 వేల టన్నుల మెట్టధాన్యాలు సేకరించబడినవి. ఇప్పుడు నిలవవున్న ధాన్యం 4 వేల టన్నులుమాత్రమే. అనగా ఈ నెలాఖరువరకే సరిపోతుందన్నమాట. మిగులు ధాన్యమంతా సేకరించబడిందిగనుక ప్రొక్యూరుమెంటు పై మొత్తాలకంటె అధికంగా చేయలేకపోయినారు.

తర్వాత, కలెక్టరు "ఇప్పటికి కష్టస్థితినుంచి దాటి బయటపడ్డాం, ఇక ఉత్తరోత్తరా పరిస్థితులు బాగుపడతాయి" అని ఆశాభావాన్ని వెల్లడిస్తూ ఇప్పటిలో జిల్లానుంచి ఎగుమతులు తక్షణమే ఆపి, ఇక్కడ సేకరించబడే ధాన్యాన్ని ఈజిల్లాలోని అవసరాలకు ఆదుకోవలసివున్నదని వివరించారు.

మంత్రి విక్టోరియాగారు మాట్లాడుతూ, జిల్లాలోని ఆహారపరిస్థితిని స్వయంగా తెలుసుకోవడం కోసమే తాను ఈపర్యటన తలపెట్టినట్లు చెప్పిరి. నెల్లూరులో ప్రొక్యూరుమెంటు సంతృప్తికరంగా జరగడమేగాక, కరువు ప్రదేశాలకు ఎగుమతులు పంపటం ముఖ్యమైన విషయమని నెల్లూరుజిల్లాను ప్రశంసించారు. ప్రొక్యూరుమెంటు విషయంలో ఎంత శ్రద్ధ తీసుకోవలసివున్నదో అంత శ్రద్ధ పంపకం విషయంలోకూడా చూపటం అవసరమని మంత్రిగారు హెచ్చరిస్తూ, ఉదాహరణకు ఒంగోలు, దక్షిణఆర్కాడునుండి వస్తున్న



ఫిర్యాదులవిషయం ప్రస్తావించి ధాన్యం భద్రంగా నిలవచేయడం విషయంలోకూడా తగినంత శ్రద్ధవహించాలని సూచించారు. "వర్షా కాలంలో, తక్షణ చర్యతీసుకోవడమే ప్రస్తుతం ఎక్కువ అవసరం" అని కోచీ విక్టోరియా హెచ్చరికచేశారు.

మన శాసన సభ్యుడు శ్రీ కాస్వులకంటి రాఘవయ్యగారు రేషను 8 ఔన్సులనుంచి 10 ఔన్సులకు పెంచవలెనని, హఠాత్తుగా మిల్లులు మూసివేయుటంవల్ల రైతులకు కష్టం కలుగుతున్నదని

—కొరవ 10 వ పేజీలో




శాస్త్రీయమైన
భృంగామలక తైలం
*
కల్పాశ్రమము
నెల్లూరు

# కేంద్రఫిలిం సెన్సారుబోర్డు: ఫిలిం వ్యాపారసంస్థల సూచనలు: కేంద్ర సమాచారమంత్రి శ్రీ దివాకర్‌గారి సమాధానం ★★




ఈనెల 11 వ తేది సాయంత్రం మద్రాస్ దక్షిణ భారత ఫిలిం వాణిజ్యసంఘ అధ్యక్షుడు శ్రీ హెచ్. యం. రెడ్డి, కేంద్రప్రభుత్వమంత్రి శ్రీ ఆర్. ఆర్. దివాకర్ గారికి మండలి తరఫున స్వాగతమిస్తూ, ఒకటి రెండు మాసాలలో అవతరణకు రానున్న కేంద్ర సెన్సారుబోర్డు విషయంలో తమ మండలి అభిప్రాయాలను ప్రకటించారు.

కేంద్ర సెన్సారుబోర్డులో నేగాక, ప్రాంతీయ సెన్సారుబోర్డులలోకూడా ఫిలిం వ్యాపారసంస్థల తరఫున ప్రాతినిధ్యం ఉండవలెననీ, ఆ ప్రాతినిధ్యం బొంబాయి ఇండియన్ మోషన్‌పిక్చర్సు ప్రొడ్యూసర్సు ఎసోసియేషను, మద్రాసుదక్షిణ భారత ఫిలిం వాణిజ్యమండలి, కలకత్తా-బెంగాల్ మోషన్‌పిక్చర్సు ప్రొడ్యూసర్సు ఎసోసియేషనుల వంటి పారిశ్రామిక సంస్థలచే ఎన్నుకొనబడిన వారికే ఇవ్వవలెననీ, ఆవిధంగా నియమింపబడిన ప్రతినిధులను రశైజింగ్, రివ్యూయింగ్ కమిటీలలోకూడా పాల్గొనుటకు అనుమతించవలెననీ, సెన్సారుకు మొదట ఫిలిమును పరీక్షించటానికి పూనుకొన్న "ఎగ్జామినింగ్ కమిటీ"లోని సభ్యులున్నూ, రీజనల్, లేదా సెంట్రల్ బోర్డు ఆఫీసరున్నూ, మరలా రశైజింగ్, రివ్యూయింగ్ కమిటీలలో ఉండరాదనీ, ఇది నిర్మాత శ్రేయస్సుకు భంగంకలుగకుండా ఉండటానికి అవసరమనీ, సెయి అడుగుల ఫిలిముకు రు10ల చొప్పున రుసుం విధించాలని తలపెట్టటంమాని ఇప్పటివలెనే రుసుం మాత్రమే ఉంచవలెననీ, పునః పరిశీలన అవసరమైనప్పటికీ మరలా కేరకుసుము విధించరాదనీ, శ్రీ హెచ్. యం. రెడ్డిగారు సూచించారు. కేంద్ర సెన్సారుబోర్డుయొక్క 'చిత్తు' చట్టాలను ఫిలిం వ్యాపారసంబంధమైన అన్ని సంఘాలకు అందజేసి ఆయాసంఘాల అభిప్రాయాలను తీసికొని వాటి విషయం ఆలోచించి పొందుపరచవలసిన అవసరంకూడా కలదని రెడ్డిగారు కోరారు.

సెన్సారు ప్రక్రియ ఫిలిం వ్యాపారానికి తీవ్రతరమైనటువంటిది గనుక సెన్సారు సంబంధమైన వివిధ దశలలో ప్రాతినిధ్యం తప్పకుండా వుండి తీరవలెనని రెడ్డిగారు వాదించారు. ఫిలిం విచారణ సంఘంవారి పరిశీలనపూర్తి అయ్యేలోగా రాష్ట్రప్రభుత్వాలు శాసనాలు చేయకుండా, పన్నులు విధించకుండా చూడటంకూడా అవసరమని హెచ్. యం. రెడ్డిగారు చెప్పారు.

మంత్రి సమాధానంచెబుతూ, పరిశీలన, పునఃపరిశీలన, సమీక్ష-అను మూడు దశలలోనూ ఫిలిం వ్యాపార పరిశ్రమలయొక్క అభిప్రాయాలను ప్రకటించుకోడానికి అవకాశమిచ్చినట్లయితే కేంద్ర సెన్సారుబోర్డు విషయంలో ఇంకేమీ ఆక్షేపణలకు తావుండబోదనీ, ఫిలిమును రశైజింగ్ బాడీ పరిశీలించినప్పుడు ఏమైనా అభిప్రాయభేదాలు కలిగితే అపీలు చేసుకోవచ్చుననీ, అప్పుడుఫిలిము మరలా రివ్యూ చేయటం జరుగుతుందనీ చెప్పారు. ఈ పనులు జరిగేటప్పుడు పరిశ్రమకు వ్యాపారానికి తప్పకుండా ప్రాతినిధ్యంఉంటుంది; అయితే రశైజింగ్ కమిటీలో ఫిలింవ్యాపార సంస్థలకు ప్రాతినిధ్యం ఇచ్చే విషయం ఆలోచించవలసి వున్నదని దివాకర్ చెప్పారు.

స్వయం సెన్సారు పద్ధతి-లేదా ఆత్మవిమర్శనా విధానాన్ని దివాకర్ సూచించారు. ఏదో చిత్రాన్ని సెన్సారుబోర్డుకు పంపకముందే ఫిలిం వాణిజ్యసంస్థలే స్వయంగా సెన్సారు చేసుకోవచ్చు. ఇందుకోసం ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని కేంద్ర సెన్సారుబోర్డు నిబంధనల ప్రకారం ఆ చిత్రాన్ని పరిశీలించిన తర్వాత సెన్సారుకు పంపితే ఏలాటికష్టం లేకపోవడమేగాక, ముడి ఫిలిం కూడా ఫిలిం తయారుచేసేటప్పుడే చాలా మిగులుతుందని దివాకర్ గారు చెప్పారు.



శ్రీమతి భానుమతి, ఫిలిం అభిమానులసంఘం (మద్రాసు) వారిచే ఉత్తమ తెలుగు సినీ నటిగా ఎన్నుకోబడి, 'డబల్ అవార్డ్ విన్నర్' గా గౌరవించబడింది. ఈ అపూర్వ సన్మానంపొందిన భానుమతికి మా అభినందనాలు.

## పాకిస్థాన్ జాబు

3-వ పేజీ తరువాయి

రించారట.

★ ★ ★

మాండోత్ నవాబు దోషిగాదు అని గవర్నర్ జనరల్ ప్రకటించడంతో 1949 జనవరి మాండోత్ మంత్రివర్గం పతనమైనప్పటినుండి సాగుతున్న యీ వ్యవహారకాండ యింతటితో ముగిసింది. మాండోత్ నవాబు ఖాన్ ఇఫ్తికర్ హుస్సేన్ కేసు విషయంలో గవర్నర్ జనరల్ చేసిన పత్రికాప్రకటన చాలామందిని సంతృప్తి పరచింది.

గతసంవత్సరం, మాండోత్ మంత్రివర్గము, అతని వర్గానికి చెందిన అధికార్ల ప్రవర్తనవిషయంలో నిష్పాక్షిక విచారణజరగాలని లాహోర్ పత్రికలన్నీ ఏకగ్రీవంగా కోరినవి. అప్పటి గవర్నర్ సర్ ఫ్రాన్సిస్‌మూడీ వెంటనే విచారణ జరిపించడం, దానిమూలంగా రావల్పిండి డివిజన్ కమీషనరు ఖ్వాజా అబ్దుల్ రహీం, మాంగోరీజిల్లా డిప్యూటీ కమీషనరు రాజా హసన్ అక్తర్ డిస్మిస్ చేయబడడం జరిగింది. ఆ తర్వాత మాండోత్ నవాబుపై పదకొండు దుష్ప్రవర్తన లకు విచారణసాగడం జరిగింది. మియాన్ అబ్దుల్ బారీ మద్దతుతో పలుకుబడిగల పత్రికలు సర్ ఫ్రాన్సిస్‌మూడి రాజీనామాయిచ్చేట్లు చేయడం పంజాబు గవర్నరుగా సర్దార్ అబ్దుర్ రాబ్ నిస్తార్ నియుక్తుడుగావడం జరిగింది.

గాలిమారింది. ఇటీవలజరిగిన పంజాబు ముస్లిం లీగ్ ఎన్నికలలో మియాన్ అబ్దుల్ బారీ దౌలతానా వర్గంచే ఓడింపబడి, పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్ సభ్యుడు సూఫీ అబ్దుల్ హమీద్‌కు స్థానమివ్వడం సంభవించింది. ఇప్పుడు మాండోత్ నవాబు నిర్దోషి అని తీర్పువచ్చింది. ఇకమీదట మాండోత్ వర్గపు ఎత్తులు ఏవిధంగావుంటాయో ననిరాజకీయజ్ఞులు ఎదురుచూస్తున్నారు

## పాఠకుల ప్రశ్నలు

—రాఘవరెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం

ప్ర: "శైలామణ్ణా" లో నటించిన చేలి కృష్ణవేణి ఏ ఇతర సినిమాలలో నటించింది? ఆమె భవిష్యత్తునుగూర్చి ఏమి సెలవిస్తారు?

జ: జ్ఞాపకంచేశావు మిత్రమా! క్యాలెండర్ తారను ఇంటర్వ్యూచేసి సవివరంగా అన్నీ తెలుపుతాను, కాస్త ఓపికపట్టు.

♦ ♦ ♦

ప్ర: భానుమతి, కృష్ణవేణి, నారాయణరావు, నాగయ్య, నాగేశ్వరరావు-గార్ల అడ్రసులు.

జ: అందరూ మద్రాసు సినిమారంగ వాస్తవ్యులే. అడ్రెస్: ఆంధ్రాప్రోవిన్షియల్, మద్రాసు.

♦ ♦ ♦

—వి. ఏ. రావు, పాగోడు.

ప్ర: పల్లెటూరిపిల్ల, మొదటిరాత్రి, జీవితం-వీటి ఉత్తమచిత్రం?

జ: ముమ్మాటికీ 'పల్లెటూరిపిల్ల.'

♦ ♦ ♦

ప్ర: పేరుపొందిన సినిమానటులందరూ ప్రొడ్యూసర్లవుతున్నారుకదా, ధనాపేక్షకా, ఫిలిం పరిశ్రమ వృద్ధిపొందటానికా? నటులే ప్రొడ్యూసర్లయితే ఫిలిం పరిశ్రమ ఏస్థితికానున్నది?

జ: మీ ప్రశ్నలో ధ్వనిస్తున్న అభిప్రాయం నటులు ప్రొడ్యూసర్లయితే ఫిలింపరిశ్రమ అధోగతి పాలవుతుందనికదూ! రాజకపూర్, జయరాజ్ మొదలైన ప్రముఖులు నిర్మాతలై చక్కని చిత్రాలు నిర్మించలేదా?

♦ ♦ ♦

—అంబుజవల్లి. నెల్లూరు.

ప్ర: "జీవితం" లో తనపాత్రను శ్రద్ధతో పోషించుకోలేదని నారాయణరావుగారిని నా అభిప్రాయం, మీ రేమంటారు?

జ: విచిత్రమైన ఆ చిత్రంలో తమిళ దర్శకుడు గీచిన గీతలో బంధితుడైన నారాయణరావు, నాలోటి అభిమానుల హృదయాన్ని స్పందింపచేయలేకపోయాడని చింతిస్తున్నాను. కాని శక్తి వంచనలేకుండా నటించి ఆవేశముంచెలేక లేదనిపించుకొన్నారు.

♦ ♦ ♦

—పట్నం సుబ్రహ్మణ్యం. నెల్లూరు.

ప్ర: యస్. వరలక్ష్మి, టి. ఆర్ మహాలింగంలకు పెండ్లి అయినది ఎంతవరకునిజమండీ?

జ: అబద్ధం. వధూవరులలో పెండ్లికుమారుని పక్షంనుంచికానీ, పెండ్లికూతురు పార్శ్వంనుంచిగానీ, శుభలేఖలో ఆహ్వానమో ఇంతవరకూ మాకు రాలేదుకదయ్యా!

—తరువాత 9-వ పేజీలో.

# ప్రశ్నలు, సమాధానాలు

ప్రశ్న: "వెనక రంగాగారు జమీందారీ రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ కళా వెంకటావుగారి కంటె పరిశోధనం వంటివే జమీన్ రైతులకు ఎక్కువ ఉపకారం చేసినారు, అని చెప్పినది మీరు చూచారుగదా: దాన్నిగూర్చి మీ అభిప్రాయమేమి?"

సమా: అవును, చూచినాము. రంగాగారి అభిప్రాయం ఏ సంగతి ఏ సందర్భములో చెప్పబడినదో దానినిబట్టిగానీ అన్వయించడానికి వీలులేదు. కాని, మా అభిప్రాయంలో జమీందారి సమస్యలలో రంగా, పరిశోధనపంతులు, కళా వెంకటావుగారలు ముఖ్యులూ జమీన్ రైతుల క్షేమాన్ని గూర్చి పాటుపడినవారే. అయితే రంగాగారు ప్రథమంలో ఈ ఉద్యమాన్ని లేవతీసినారు; పరిశోధనపంతులు మంత్రిగా ఈ సమస్యలను క్షుణ్ణంగా విచారించి చరిత్రాత్మకమైన నివేదికను తయారుచేశారు; కళా వెంకటావుగారు జమీందారీ రద్దుశాసనం తయారుచేయుడంలో అడ్డుపడిన పంతులు చికిత్స హృదయులతో హోరాహోరిగా పోరాడి శాసనాన్ని తయారుచేయడమే గాక దాన్ని అమలు జరపడానికిగూడా అవసరమైన కృషిచేసి భారతదేశంలో ప్రప్రథమంగా జమీందారీరద్దు కృషికి పాటుపడినారు. కావున ఈ ముగ్గురిని రాజకీయముగా భేదాలతో గాక చరిత్ర [illegible] విశాలదృక్పథంతో చైతన్యంగా చూడవలసివున్నది. వెంకటావుగారి కృషిని మాచినాకైనే మరిలా రాజకీయాల్లో కీర్తి, వక్రమార్గాలు పట్టినా మాపిలం [illegible] అభిమానాన్ని పదేపాలకే నిందిలపాలవుతున్నది.

☘ ☘ ☘

ప్రశ్న: "అయితే ఇనాముల విషయంలో కళా, పరిశోధనపంతులు రైతులకు ఎంతవరకు ఉపకరించినారో చెప్పగలరా?"

సమా: ఈ విషయంలో పరిశోధనపంతులు సమగ్ర విచారణ జరపక ఇనాందారులను పెంక మాటపక్కో, యేమో ఆ ప్రశ్నను గూర్చి తన రిపోర్టులో ఇనాములవిషయంమాత్రం జమీందారీలలో చేర్చక, వేరేశాసనం కావలెనన్నారు. అట్లున్నా అంతకు ముందే బొబ్బిలి రాజా ఇనాములనుకూడా జమీందారీలతో కలిపి 1936 లో ఎస్టేటు ల్యాండు ఆక్టు సవరణ చట్టం సృష్టించివున్నప్పుడు పంతులు తన విచారణలో ఇదికూడా సమగ్రంగా విచారించి దానికి వేరేశాసనం అవసరమైనప్పటికీ వేరే సూచనను చేసి తీసిమాదిరే చిత్తు చట్టాన్నికూడా మనవాయిచ్చి వుండవలసినది. అట్లు చేయక పోవటేగాక జమీందారీ రద్దు శాసనం శాసన సభకువచ్చినప్పుడు తన శిష్యులతోమంతా ఇనాములను దానిలో చేర్చరాదని పట్టుబట్టి అడ్డుపడి కొంతవరకు కృతకృత్యులైనారుకూడా. కావున ఇనాముల విషయంలో పంతులు వారి అనుయాయులు ఇనాము రైతులకు చెరుపుచేసినవారనే మా నిర్ణయం.

కళా వెంకటావుగారో, ఇనాములనుకూడా జమీందారీ రద్దు చట్టములో చేర్చి ఇనాముదారుల మూడా దెబ్బను తట్టుకొని హైకోర్టువారి నిర్ణయాలకుగూడ కొంత ప్రతిఘటించి ఈ వారిప్య దృష్టిగల నేటి శాసన సభలో ఏగి కొంతవరకైనా ఇనాముల ప్రశ్నను తెగ్గించినాడంటే ఆయన కృషినీ, ఆయన సేవనూ, ఇనాము రైతులూ, చరిత్రకారుడూ విస్మరించలేరు. ఇతనుదప్ప నేటి మంత్రివర్గంలో ఇనాముల ప్రశ్నలో మరెవ్వరైనా కూడా వేలుపెట్టియుండలేదు. అయితే చట్టంలో లోపములులేవని మేమనడంలేదు. ఎన్నో లోపాలు [illegible] న్నవి. ధాన్యపుకిస్తుల విషయంలో ఇనాముదారులను సంతోష పెడదామనే ధోరణితో వెంకట్రావుగారుచేసిన పొరపాటు కొండంత ప్రమాదమైంది. అయితే అతనేవ్వంటే తిరుగా సవరణ కొరవమైనా తెచ్చేవాడు. కొన్ని ఇనాములను గూర్చికూడా వేరే శాసనం తెచ్చేవాడనికూడ మా నమ్మకం. కాని, వెంకటావుగారు చేసినదానికంటె మెరుగైన మాదవలతో అధికార విల్లాకటి పంతులు ఈనాడైన తేగలిగితే మాకంటె సంతోషించే వారుండరు.

## బహిరంగ లేఖలు

[7_వ పేజీ కొరవ]

సరమైన సలహాలు, ఉపదేశాలు చేస్తుండవచ్చును. ఈ విధమైనఏర్పాటు మీ హయాములోనే చేయగలిగితే కీర్తిప్రతిష్ఠలు మీకు దక్కుతవి. కావలిస్తే ఈవిషయంమీద సలహాలు ఆచంట లక్ష్మీపతిగారిద్వారా పొందవచ్చును.

—"జమీన్ రైతు"

* * *

వి. ఆర్. హైస్కూలుగారికి,
కాలేజిగొర్రెండ్సు, నెల్లూరు.

ఆర్యా,

ఇప్పటి మూడు మాసాలనాడు స్కూలుతెరిస్తే ఈనాటికి ఇంగ్లీషుపాఠాలు చక్కగా జరగడం లేదని విద్యార్థులు ఘోరున ఏడుస్తున్నారు. అక్కడ రాజు విదేశయాత్రలతోనూ, అనారోగ్యంతోనూ వాయిదాలువేస్తుంటే విద్యార్థులు బాధపడవలసిందేనా? అయితే కొంతకాలకు హెడ్మాస్టరు పర్ది కంటున్నాడనే విషయం మేము కాదనడంలేదు. అయినా ఈవిషయంలో తగినశ్రద్ధ చూపవలసిందని ప్రార్థిస్తున్నాము. —"జమీన్ రైతు"

నిన్న, మొన్న అక్కరాజు వస్తువున్నాడన్నందుకు సంతోషం.

* * *

రాజకీయబాధితుల సంఘంవారికి,
C/o సుబోధిని ఆఫీసు, నెల్లూరు.

ఆర్యా,

కొందరు స్త్రీ బాధితులకు సిద్ధిపురం లంకలో భూము లివ్వారని తెలుస్తున్నది. భూములు ఇవ్వడంలో రాజకీయబాధితుల అభిప్రాయంబట్టిగాకుండా భూములు మెట్ట లేకలు, దగ్గర దూరాలు, సదుపాయాలు గమనించి ఎక్కువ బాధపడినవారికి, తక్కువబాధపడినవారికి తర తమ భేదాలుగా నిర్ణయించినయెడల బాగుంటుంది. అదీగాక స్త్రీలందరికి ఒకేచోట యివ్వలేకపోతే, కొందరు లంకలో నెలువులలోనే స్త్రీ లందరికీ యివ్వడం బాగుంటుందని మా సూచన.

"పత్రికాబంధు" సంపాదకుడు మున్. త. ఆచార్య ధర్మపత్నిన్ని, "చిత్రాంగి" సంపాదకురాలున్నా అయిన శ్రీమతి అన్నపూర్ణమ్మ ఇంకా ఏభూమీ నిర్ణయించలేదనికూడా వింటున్నాము. ఆమె, మద్రాసునుండి నెల్లూరికివచ్చి కనకమ్మగారి ఆధిపత్యంక్రింద సత్యాగ్రహంలోనే జైలుకు వెళ్లిన విదుషి. ఈమెపట్ల ఉదాసీనం వహించడానికి మేమేగాదు, లోకం ఒప్పుకోదు. శ్రద్ధ వహించవలసిందని మిక్కిలి ప్రార్థిస్తున్నాము.

—"జమీన్ రైతు"

